# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 7 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 8-4 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

- పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- మిథిలా మండపంలో మారుమోగిన రామనామ స్మరణం
- ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం
- అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని -మిగతా 2 లో



# గ్యాస్ సిలిండర్ పై రూ.50 పెంపు

- మరోమారు వాతలు పెట్టిన కేంద్రం
- పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై -మిగతా 2 లో




## ఆర్టీసీలో మరోమారు
# సమ్మె సైరన్

- మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె
- టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే -మిగతా 2 లో

## బీజేపీ, బీఆర్ఎస్ రెండు
# ఒక్కగూటి పక్షులే

### తెలంగాణ కు రూపాయి సాయం కూడా చేయని బీజేపీ



- లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం
- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

**హైదరాబాద్ ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష -మిగతా 2 లో



## స్టాక్ మార్కెట్ పెట్టుబడులు
# అనుకూలం కావు

### మార్కెట్ల కుదేలుపై రాహుల్ వ్యాఖ్యలు


**పాట్నా ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత స్టాక్ మార్కెట్ల పతనంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. స్టాక్ మార్కెట్లో -మిగతా 2 లో



# సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

- ఫ్యూచర్ సిటీ, స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ -మిగతా 2 లో



# హెచ్‌సీయూ భూముల పై విచారణ వాయిదా

- 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ -మిగతా 2 లో

# సీఎం రేవంత్ తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ



2 లో

## ఫేక్ వీడియోలతో
# దుష్ప్రచారం

- కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ
- పోలీసులను ఆదేశించిన డిప్యూటి సీఎం భట్టి
- టీచర్స్ అసోసియేషన్ సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ



**హైదరాబాద్ ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. -మిగతా 2 లో



# మద్యం అమ్మకాల జోరు

### భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం

**హైదరాబాద్, ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో -మిగతా 2 లో

# గ్యాస్ సిలిండర్ పై రూ.50 పెంపు

(మొదటి తరువాయి)

ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కగూటి పక్షులే

(మొదటి తరువాయి)

ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటీఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.

## హెచ్‌సీయూ భూముల పై విచారణ వాయిదా

(మొదటి తరువాయి)

జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

(మొదటి తరువాయి)

నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు.

## సీఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్, ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):
జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.

## ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

(మొదటి తరువాయి)

భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే పక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు.

# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

(మొదటి తరువాయి)

నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

### ఆర్టీసీలో మరోమారు

# సమ్మె సైరన్

(మొదటి తరువాయి)

నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు-జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

### స్టాక్ మార్కెట్ పెట్టుబడులు

# అనుకూలం కావు

(మొదటి తరువాయి)

అపరిమిత డబ్బు సంపాదిస్తున్నప్పటికీ, అందరికీ దాని ప్రయోజనం లభించదని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు స్టాక్ మార్కెట్‌లో పతనానికి దారితీశారు. ఇక్కడి ప్రజలలో ఒక శాతం కంటే తక్కువ మంది స్టాక్ మార్కెట్లో తమ డబ్బును పెట్టుబడి పెట్టారు. అంటే స్టాక్ మార్కెట్ మీకు అనువైన స్థలం కాదు. దానిలో అపరిమిత డబ్బు సంపాదిస్తారు. కానీ మీరు దాని ప్రయోజనం పొందలేరు ఏప్రిల్ 2న, అధ్యక్షుడు ట్రంప్ స్నేహపూర్వక దేశాలు సహా అమెరికాకు వచ్చే దాదాపు అన్ని దిగుమతులపై రెసిప్రోకల్ టారిఫ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో మన వస్తువులపై 26 శాతం పన్ను కూడా ఉంది. ఈ చర్య ఇవాళ సోమవారం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున షేర్ల అమ్మకాలకు దారితీసింది. భారతదేశ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సూచీ ఇంట్రాడే ట్రేడ్‌లో దాదాపు 4,000 పాయింట్లు- పడిపోయింది.

# మద్యం అమ్మకాల జోరు

(మొదటి తరువాయి)


శాఖకు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు-సరపరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సెల్స్ పెరిగాయి. గతంతో పోలిస్తే ప్రతి సంవత్సరంలాగ తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.

## తెలుగు పంచాంగం 8/4/2025,మంగళవారం



సూర్యోదయం & సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:08
సూర్యాస్తమయం: సాయంత్రం 6:27
తిథి
శుక్ల ఏకాదశి: ఏప్రిల్ 7 సాయంత్రం 7:03 నుండి
శుక్ల ద్వాదశి: ఏప్రిల్ 8 సాయంత్రం 6:35 నుండి ఏప్రిల్ 9 సాయంత్రం 6:14 వరకు
నక్షత్రం
మఖ: ఉదయం 7:07 వరకు
పుబ్బ: ఉదయం 7:07 నుండి ఏప్రిల్ 9 ఉదయం 8:11 వరకు
అశుభ సమయాలు (దోషకాలాలు)
రాహుకాలం: మధ్యాహ్నం 3:26 నుండి సాయంత్రం 4:59 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:21 నుండి 1:54 వరకు
దుర్మొహూర్తం:
ఉదయం 9:24 నుండి 10:13 వరకు
మధ్యాహ్నం 2:07 నుండి 2:56 వరకు
వర్జ్యం: సాయంత్రం 4:19 నుండి 5:55 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:54 నుండి 12:43 వరకు
అమృతకాలం: సాయంత్రం 4:19 నుండి 5:55 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:31 నుండి 5:19 వరకు

# 985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు





- -ఏదుల రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి లింకు కెనాల్ ఏర్పాటు
- -నియోజకవర్గానికి మరో వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు
- -పదివేల కోట్లతో నిరుద్యోగ యువతకు రుణ సదుపాయం
- -మీ బిడ్డగా పని చేస్తా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తా
- -చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి

**వనపర్తి,ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి నియోజకవర్గం లో త్వరలోనే రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి పేర్కొన్నారు సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్, సి ఎమ్ ఆర్ ఎఫ్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత పాలకులు వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువగా చేశారని,సమవుజ్జి గురించి మాట్లాడేవారు అవినీతిలో కాకుండా అభివృద్ధిలో సమవుజ్జిగా ఉంటే ఎంతో బాగుండేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు 15 నెలల కాలంలో 1000 కోట్ల అభివృద్ధి పనులు చేశానని మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారంచుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కొందరు నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు నియోజకవర్గంలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్ తో ఒక్క చుక్క నీరు కూడా నియోజకవర్గానికి రాదని అలాంటి ఏదుల రిజర్వాయర్ నుంచి లింకు కెనాల్ ఏర్పాటుచేసి వనపర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పదివేల కోట్ల రూపాయలతో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు .నియోజకవర్గంలో పలు మండలాలలో 30 పడకల ఆసుపత్రులు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయ లక్ష్యంతో సొంత భవనాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రతి నిరుపేద సైతం సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యాన్ని పొందాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు

మహిళా అభ్యున్నత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుబడి ఉందని ఇందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల బలోపే దానికి సంఘాలను భాగస్వామ్యం చేస్తూ ఆర్టీసీ బస్సుల కొనుగోలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.త్వరలోనే మహిళల భాగస్వామ్యంతో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు,గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులతో పాటు, మండలానికో అధునాతన పాఠశాలలనునిర్మించబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 207మంది లబ్ధిదారులకు 2,07,24,012 కోట్లరూపాయల విలువగల చెక్కులను అందజేశారుఅదేవిధంగా 791 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 2,07,63000 విలువగలచెక్కులను ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్దలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సి ఎమ్ ఆర్ ఎఫ్ లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

- గుండె శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న నేతలు



**ఆమనగల్లు, ఏప్రిల్ 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను సోమవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇటీవల హృదయ సంబంధిత సమస్యలతో శస్త్ర చికిత్సకు గురైన ఆయన ప్రస్తుతం హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. వంశీకృష్ణ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు టీపీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు జవహర్ లాల్ నాయక్ హైదరాబాద్ చేరుకొని ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## యాదాద్రి లాడ్జ్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



**షాద్ నగర్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్ నగర్ బైపాస్ రోడ్డులో కేశంపేట్ రోడ్డు చౌరస్తా వద్ద నిర్మించిన యాదాద్రి లాడ్జ్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు ప్రారంభించారు.అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, అగ్గనూర్ బస్వం, రఘునాద్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,బాలరాజు గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్, తుపాకుల శేఖర్, అన్వర్, నవీన్, ముబారక్ అలీ ఖాన్,లింగం యాదవ్ సందీప్ గౌడ్,, తదితరులు పాల్గొన్నారు..

## దిల్‌సుఖ్ నగర్ పేలుళ్ల పై నేడు తీర్పు

**హైదరాబాద్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారంతెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# వైభవంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

### కళ్యాణానికి హాజరైన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



**కడ్తాల్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం విశ్వకర్మ చేతివృత్తుల సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పాల్గొని ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి (వీరప్పయాచార్యులు) ( సా.శ.1608- సా.శ.1693) సాంధ్రసింధు వేదమనుపేర ప్రఖ్యాతి గాంచిన కాలజ్ఞానాన్ని బోధించిన మహా యోగి అని కొనియాడారు. ఆత్మజ్ఞాన ప్రబోధకులు, కాళికాంబ సప్తశతి, వీరకాళికాంబ శతకాలద్వారా ప్రపంచానికి తత్త్వబోధ చేసిన జగద్గురువు అని ఆయన అన్నారు. వైఎస్ఆర్ జిల్లా లోని కందిమల్లయ్యపల్లెలో చాలాకాలం నివసించి కాలజ్ఞానం రచించి సా.శ. 1693లో సజీవ సమాధి నిష్ఠనొందినారనీ గుర్తు చేశారు. శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామివారి వలన ప్రసిద్ధి పొందుట చేత కందిమల్లయ్యపల్లె తర్వాతి కాలములో బ్రహ్మంగారిమఠంగా ప్రసిద్ధి చెందినది అని ఆయన అన్నారు. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది వీరబ్రహ్మేంద్రస్వామివారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పడం జరిగిందని ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారన్నారు. కాలజ్ఞానంలో చెప్పినవన్నీ జరిగాయి..? జరుగుతున్నాయనీ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ చేతివృత్తుల సేవా సంఘం అధ్యక్షుడు లక్ష్మాచారి, మండల బి.ఆర్.ఎస్ మహిళా సంఘం అధ్యక్షురాలు వాణిశ్రీ, కొండ్రి గాని బోడు తాండ మాజీ ఉపసర్పంచ్ శ్రీను, సంఘం సభ్యులు యాదయ్య చారి, బ్రహ్మయ్య, లింగాచారి, మురళి, శివలింగం, మహేష్, రమేష్, రామకృష్ణ, నాగరాజు, గణేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలి

- రమావత్ రవీంద్ర కుమార్




**దేవరకొండ, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** దేవరకొండలో భవ్య శ్రీ హాస్పిటల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నల్గొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం అత్యంత ముఖ్యమని, ఆ దిశగా నాణ్యమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. భవ్య శ్రీ హాస్పిటల్ ప్రాధాన్యతను వివరిస్తూ, ఇది స్థానికులకు ఆధునిక వైద్య సేవలను అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు.

## నూతన శాసన మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్.



**హైదరాబాద్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, ప్రముఖ సినీనటి మరియు రాజకీయ నాయకురాలు విజయశాంతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారమైన సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రాభివృద్ధి, ప్రజాసేవ మరియు ప్రజల సంక్షేమం కోసం నూతన సభ్యులు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శాసన మండలిలో వారి అనుభవం, నాయకత్వం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, పటేల్ మహేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# కె.సి.ఆర్ వల్లే తెలంగాణకు స్వేచ్ఛ,స్వపరిపాలన సిద్ధించింది





**-ప్రజా సంక్షేమమే పరమావధిగా కె.సి.ఆర్ పాలన సాగింది**

**-బి.ఆర్.ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి,ఏప్రిల్ 07(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కె.సి.ఆర్ నాయకత్వములో ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగనున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది. భారీగా తరలివచ్చిన కార్యకర్తలకు నిరంజన్ రెడ్డిదిశ నిర్దేశం చేస్తూరజతోత్సవ సభను విజయవంతం చేయుటకు గ్రామగ్రామాన సమావేశాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను,ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. 25ఏండ్ల బి.ఆర్.ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్పూర్తి కలిగించాలని కోరుకున్నారు. తెలంగాణ ఆస్తి కె.సి.ఆర్ అని 14 ఏండ్ల ఉద్యమ చరిత్ర ,10 ఏండ్ల అధికారంలో తెలంగాణ కె.సి.ఆర్ నాయకత్వములో సుభిక్షంగా మారిందని కొంతమది కుట్రలు కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజలలో అభిమానం తగ్గలేదని అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని కె.సి.ఆర్ విలువ బి.ఆర్.ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చింది అని అన్నారు. 20రోజులలో నాయకులు మండల,గ్రామ సమావేశాలు పార్టీ పతాక ఆవిష్కరణ చేసి సభ విజయవంతం చేయుటకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.నాయకులు ఎల్లపుడు ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలలోపాలుపంచుకోవాలని అటువంటి నాయకులకే పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు రజతోత్సవ సభవిజయవంతం తోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు రైతు బంధు రైతు రుణ మాఫీ రైతు భరోస,మహిళలకు 2500,తొలంబంగారం,నిరుద్యోగ భృతి వంటి అంశాలు ప్రజలకు వివరించాలని అన్నారు. రజతోత్సవ సభవిజయవంతం తో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని సకల జనులు బి.ఆర్.ఎస్ వైపు చూస్తారనినిరంజన్ రెడ్డి అన్నారునియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, చంద్రశేఖర్ నాయక్,కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, పట్టణపార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,దిలీప్ రెడ్డి,వనం.రాములు,రాళ్ళ. కృష్ణయ్య,మాణిక్యం, వేణుయాదవ్,వెంకటస్వామి, మాజీప్రజాప్రతినిధులు రఘుపతి రెడ్డి, బోర్ల.భీమయ్య,కృష్ణా నాయక్, లక్ష్మమా రెడ్డి, కర్రేస్వామి, రాజశేఖర్,మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ,నాగన్న యాదవ్,ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి , సమద్ స్టార్.రహీమ్, ఇమ్రాన్,హేమంత్ముదిరాజ్ ,సూర్యవంశం.గిరి జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము,సునీల్ వాల్మీకి మహిళా నాయకురాలు నందిమల్ల. శారద,నాగమ్మ,జమ్ములమ్మ, సాయిలీలా, కవితా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ముందస్తు అరెస్ట్

**-చలో గిరిజన సంక్షేమ భవన్ కు పోనివ్వకుండా అడ్డుకున్న పోలీసులు**

**-పెండింగ్ లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ సబ్సిడీ రుణాలు తక్షణమే విడుదల చేయాలి**

**-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ డిమాండ్**



**కడ్తాల్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** లంబాడి హక్కుల పోరాట సమితి మరో పోరాటానికి సిద్ధమయింది. 2019-21 సంవత్సరానికి గాను ట్రైకార్ లో ఉన్న 219 కోట్లను వెంటనే మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని సోమవారం గిరిజన సంఘాలు చలో గిరిజన సంక్షేమ భవన్ పిలుపునిచ్చాయి. ఇందుకుగాను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి హడావిడి చేస్తుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-21 సంవత్సరంల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులు స్వీకరించి అందులో నుండి 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించిందని తెలిపారు. వారి ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కును రెడీ చేసి ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ పేరుతో 30 వేల మంది గిరిజన యువతి యువకులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

# పల్లెపల్లెన బీజేపీ జెండా ఆవిష్కరణ



**మానుకోట ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కురవి మండలం లోని బీజేపీ పార్టీ 45 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేసిన బూతు అధ్యక్షురాలు సరిత . నల్లెల్ల గ్రామం లో బూతు అధ్యక్షురాలు సరిత ఆధ్వర్యంలో మండల కన్వీనర్ శ్రీరామోజు నాగరాజు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని సూచించారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోడి రామకృష్ణ, భూక్యా కృష్ణ, మాలోతు వెంకన్న, బూతు అద్యక్షులు తిరమల్, మరియు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మోత్కూరు,ఏప్రిల్ 7 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోత్కూర్ మున్సిపాలిటీ 11 వ బూత్ ఆరెగూడెంలో కన్వీనర్ చేకూరు మల్లేష్ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి 13 వరకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు జరుగుతాయని ప్రతి వార్డు నుండి పార్టీ జెండావిష్కరణ చేయాలన్నారు.కందుకూరి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి,మాజీ రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జున రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి, దొంతి నర్సిరెడ్డి, ఎడ్ల రాము,ముత్తినేని తిరుమలేష్, నల్ల మాసిరెడ్డి,నాగుల సింహాద్రి, జీనకల దశరథ, బీసు మధు,టంగుటూరి వెంకన్న, అన్నపు సత్యనారాయణ, మరాఠీ విజయలక్ష్మి,మాద సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# విద్యాభిమానం

అభిమానం..! విద్యాభిమానం..!!
రెండు చేతులను సాచి అడిగితేనో
గుండెలు లబోదిబో బాదుకుంటేనో
డబ్బులను ఎగజల్లి కొనుక్కుంటేనో
వచ్చేది కాదూ..! నలుగురు మెచ్చేది

అభిమానం..! విద్యాభిమానం..!!
అధికారము అహంకారముతోనో
బాహుబలం సంఘబలముతోనో
కుల-మతాల సంఘటిత్వంతోనో
అందాలను వింతగా ఆరబోస్తేనో
వచ్చేది కాదూ..! నలుగురు మెచ్చేది

అభిమానం..! విద్యాభిమానం..!!
చెమటను చిందించనిదే
త్యాగాలను ఆచరించనదే
పాదము పరుపు దిగనిదే
పాదము ముల్లు తొక్కనిదే
కష్టాల కడలిలోనూ ఎదురు ఈదనిదే
దేహం సుఖసౌఖ్యాల దాహం తీరనిదే
వచ్చేది కాదూ..! నలుగురు దీవించేది

అభిమానం... విద్యాభిమానం
స్వాభిమానం ఆత్మాభిమానం
అంతరంగాన పుట్టుచుండూ
ఎవరునూ ఆపలేరు అరిచేతులను
అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు
అభిమానం విద్యాహీనులు ఆపలేరు
లోకులు కాకులేనోయ్ అంతరాలను
చెరిపేసి ఐక్యతను చాటుచుండును

ఎటుబడితే అటూ పోవడానికి
విద్యార్థులు గొర్రెలు కాదుకదా..!?
విద్యార్థులు అక్షరాల బుద్ధిజీవులు
విద్యార్థుల నారుమడిలో నీళ్ళుకాదు
ఎటు మలిపితే అటూ మళ్లిపోడానికి
తమ కాళ్ళపై తాము నిలబడువాళ్ళు

విద్యార్థులు సంతలో సరుకులు కాదు
బేరమాడి బుజ్జగింపులు చేయడానికి
అక్షరాల పూగుత్తులను ఏరుతున్నారు
ఉత్తమ గురువులకు పూలమాలలు వేసి
విద్యాపరిమళాలు విశ్వవ్యాప్తి చేస్తామనీ
గురువులకు పాదాభివందనం చేస్తామనీ

డా"జోగు కృష్ణయ్య
రంగారెడ్డి జిల్లా



# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం



**కల్వకుర్తి, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి రెవిన్యూ డివిజన్ రైస్ మిల్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం పట్టణంలోని శుభం గార్డెన్ లో అట్టహాసంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ, కార్యదర్శిగా పోల విజయ్ కుమార్, కోశాధికారిగా ఎనమనగండ్ల రవి బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మిల్లర్స్ అసోసియేషన్ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. ఉపాధ్యక్షులుగా వెంకటేష్, గోవింద శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రమేష్ లు బాధ్యతలు స్వీకరించారు. ఉప కార్యదర్శిగా ప్రభాకర్, కృష్ణ, రవి, హరికృష్ణ లు బేతంచ స్వీకరించారు. ముఖ్య సలహాదారులుగా జూలూరు రమేష్ బాబు, మాచిపెద్ది రామస్వామి, గోపిరెడ్డి రామిరెడ్డి, గుబ్బ వెంకటేష్, గోవింద కృష్ణయ్య, రాజశేఖర్ రెడ్డి, మేడిశెట్టి వేణుగోపాల్, గుండ కృష్ణయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవి, కోశాధికారి నవీన్ తోపాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. ?

## ఆర్టీసీ కండక్టర్‌కు సీఎం బంపర్ ఆఫర్

**హైదరాబాద్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.

## ఎల్లమ్మ రంగాపూర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన కే.వి.ఎన్. రెడ్డి



**వంగూర్,ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వంగూరు మండల పరిధిలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కే.వి.ఎన్. రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనంత గొప్ప సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం గర్వకారణమని తెలిపారు. ఈ పథకానికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ పథకం రాష్ట్ర ప్రజల ఆదరణకు పై, ప్రభుత్వంపై ఎల్లప్పుడూ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ లో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వంగూరు మండల ఎమ్మార్వో, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు, అచ్చంపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ క్యా.ఎం. మల్లయ్య, తుమ్మలపల్లి రాజశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ముత్యాల్ రెడ్డి సహా గ్రామస్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సర్కిల్ 18 నూతన డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, టిడిపి, బిజెపి, ఎంఐఎం నేతలు ....





**ఖైరతాబాద్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఖైరతాబాద్ జోన్ సర్కిల్ 18 నూతన డిప్యూటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సమ్మయ్య కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిసిసి జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర, టిడిపి బాలాజీ గోస్వామి, బిజెపి ఎంఐఎం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## యువతిపై అత్యాచార యత్నం

### ప్రతిఘటించి తప్పించుకున్న యువతి



**హైదరాబాద్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నగరంలో రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.


## రేమండ్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి




**హైదరాబాద్, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారి రమేష్ హైదరాబాద్ లో నూతనంగా ప్రారంభించిన రేమండ్ (శ్రీ రాజ రాజేశ్వరి టెక్స్ టైల్స్) షాపు ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని,శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్, నాగిళ్ళ కుమార్,రమణ రెడ్డి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కన్ను మూసి తెరిచే లోపే ఈదురు గాలీ బీభత్సం





**మూటకొండూరు, ఏప్రిల్ 07 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మూటకొండూరు మండలం లోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం రాత్రి 9 గంటలకు ఈ దురు గాలులు బీభత్సం సృష్టించాయి. రోడ్డు పై ఉన్న ట్రాఫిక్ బోర్డులు సైతం గాలికి ఎగిరి ఎగిరిపోయాయి. విద్యుత్తు స్తంభాలు, నియంత్రిక నేలకొరిగాయి. మండలం లోని పాలు తోటల్లో మామిడి కాయలు పూర్తిగా రాలిపోవడంతో రైతులకు నష్టం కలిగింది. పలు చోట్ల విద్యుత్తు స్తంభాలు పడిపోవడంతో సరఫరాకు అంతరాయం కలిగింది వెంటనే చూసిన స్థానికులు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించిన వస్తువులను తొలగించారు.

## రెండు బైకులు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

**కల్వకుర్తి, ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



వంగూర్ మండలం జాజాల గ్రామానికి చెందిన బాలస్వామి గౌడ్ తన బైక్ పై జాజాల నుండి రఘుపతిపేట కు వెళు తుండగా మార్గమధ్యలో ఎదురుగా పల్సర్ బైక్ పై వస్తున్న కార్వంగ గ్రామానికి చెందిన తీగల వెంకటయ్య వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. వెంకటయ్య కు స్వల్ప గాయాలుకాగా బాలస్వామి గౌడ్ కు తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. స్థానికులు 108 కి ఫోన్ చేయగా కల్వకుర్తి ప్రభుత్వ హాస్పటల్ కి అక్కడి నుండి హైదరాబాద్ రహదారిలో ఉన్న ఎన్నమ్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అక్కడి డాక్టర్లు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి తీసుకెళ్లాల్సిందిగా సూచించారు.

## విద్యార్థుల అభ్యున్నతికి పాలిటెక్నిక్ మెటీరియల్ పంపిణీ చేసిన ఎనుముల కృష్ణా రెడ్డి



**వంగూర్,ఏప్రిల్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల అనంతరం విద్యార్థుల భవిష్యత్తు అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని, పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విలేజ్ డెవలప్మెంట్ అధ్యక్షులు ఎనుముల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు బొజ్జ కృష్ణారెడ్డి, సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, వేమారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కర్ణాకర్, విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.







# సమస్యల వలయంలో గ్రామాలు

## పట్టించుకోని అధికారులు

- ఇబ్బందుల్లో గ్రామాల ప్రజలు
- స్థానికంగా ఉండని పంచాయతీ కార్యదర్శులు
- ప్రత్యేక అధికారుల పాలనలో పరిపాలన అధోగతి







**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 7 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జిల్లాలోని మూటకొండూరు మండలంలో ఆయా గ్రామాల్లో సమస్యలు ఎక్కడి కక్కడే తిష్టవేశాయి. ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించింది.పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన గాడి తప్పుతుందని ఆరోపణలు లేకపోలేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవతున్నారని విమర్శలు లేక పోలేదు. ప్రత్యేక పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నెలకొన్నది అక్కడక్కడ గ్రామాలలో అంతర్గత రోడ్ల ఇరువైపున గడ్డి పిచ్చి మొక్కలు పెరిగిపోయి అపర్నిభ్రంగా దర్శనమిస్తున్నాయి. గ్రామాలలో అక్కడక్కడ ఏర్పడిన గుంతల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. మండల పరిధిలోని వర్టూర్ గ్రామంలో ఒక కాలనీ దగ్గర సీసీ రోడ్డు పక్కన పెద్ద గుంత ఏర్పడింది. దీంతో వర్షం నీరు నిల్వ ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. అంతే కాకుండా నల్ల నీళ్లు కూడా పూర్తిగా అదే గుంతలో విడిచి పెడుతున్నారు మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రి భవనం పక్కన పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అపరిశుభ్రంగా మారింది. అలాగే వాటర్ ప్లాంట్ పక్కన పూర్తిగా నీరు లీకేజీ ఉండడం తో నీరు పూర్తిగా వృధా అవుతుంది అంతే కాకుండా మండలం లో మురుగు కాలువ నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోందని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో విషసర్పాలు సంచరిస్తుండటంతో భయాందోళనకు గురయ్యే పరిస్థితి దాపురించిందని స్థానికులు పేర్కొంటున్నారు. మురుగు కారణంగా దోమలు అధికమై రాత్రి సమయంలో ప్రశాంతంగా నిద్ర పోయే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వీధి ప్రజలు వాపోతున్నారు.మండలంలోని వర్టూర్,మూటకొండూరు, మాటూరు చందేపల్లి గ్రామాల్లో విధిదీపాలు నిరాతరం వెలుగుతూనే ఉన్నాయి గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి సమస్య ఎప్పుడూ రాలేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే తమ సమస్యను పట్టించుకోవడం లేదని మాటూరు నుండి వర్టూరు వెళ్ళే దారిలో సుమారు 2.4 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.దీంతో రాకపోకలకు పూర్తిగా ఇబ్బంది ఏర్పడింది.ఆలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో రోడ్డు వేసిన ఒక్క మాటూరు నుండి వర్టూరు వరకు వేయకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.మండలం లోని దాదాపు అన్ని గ్రామాల్లో గతంలో ఉన్నట్లుగా ఇప్పుడు లేవు డంపింగ్ యార్డు,శ్మశాన వాటిక,ప్రకృతి వనం,పూర్తిగా నిర్మానుష్యంగా మారాయి రోజూ ఉదయం గ్రామాల్లో చెత్త తీసుకు వచ్చే ట్రాక్టర్లు కూడా ఇప్పుడు రెండు మూడు రోజులకు ఒక్కసారి వచ్చే పరిస్థితి నెలకొంది,అది కూడా చెప్పలేని పరిస్థితి.

**ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు కానీ ఇప్పుడు గాలికి వదిలేశారు**

మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీసు వారు పలు గ్రామాల దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు కానీ ఇప్పుడు అవే సీసీ కెమెరాలు నెలకు ఒరిగి పడి ఉన్నాయి ఇక ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి అయితే మరి అధ్వానంగా





తయారైంది. చుట్టం చూపుల తమకు ఇష్టం ఇచ్చిన సమయానికి కార్యాలయనికి వస్తున్నారు అధికారులు.ఇప్పటికైనా మండల ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే కొంతమేరకు సమస్యలు పరిష్కారమవుతాయని మండల ప్రజలు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు.

**మా గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా చాలా చాలా ప్రభుత్వాలు మారాయి కానీ గ్రామం లోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్డు వేయలేదు ఎప్పుడూ అడిగిన అప్పుడు ఇప్పుడు అని ఏదో ఒక సాకు చెబుతున్నారు ఇప్పుడు అయిన మా గ్రామంలో అన్ని కాలనీల్లో సీసీ రోడ్డు వేయాలి**



నారి మధర్





బోట్ల ముత్తయ్య

**మండలం లో స్ట్రీట్ లైట్ లు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు**

**మా మండలంలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోనీ మండల అభివృద్ధి కి కృషి చేయాలి**



వడ్డెబోయినా శ్రీలత మోటకొండూరు మాజీ సర్పంచ్



